క్లుప్తంగా

ఏపీ ఎన్‌జీజీఓస్ క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తెనపల్లి: ఏపీ ఎన్‌జీజీఓస్ క్యాలెండర్‌ను సత్తెనపల్లి ఆర్డీవో జీవీ రమణాకాంత్‌రెడ్డి ఆవిష్క రించారు. సత్తెనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షుడు పెండెం మణిరావు ఆధ్వ ర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎన్జీవోస్ సెక్రెటరీ ఎస్.అంబేడ్కర్, ట్రెజరర్ ఎం.కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ చందు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రవిచం ద్రకుమార్, జాయింట్ సెక్రెటరీ ఎస్ శ్రీనివాస రావు, ఏపీ హంస అధ్యక్షుడు ఇబ్రహీం, క్రోసూరు యూనిట్ ప్రెసిడెంట్ భాషా, సెక్రె టరీ మహేష్, సచివాలయాల ఉద్యోగుల సం ఘ అధ్యక్షుడు సందెపోగు శ్రీనివాసరావు, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ కుసుమ, తోట శ్రీనివాసరావు, అశోక్ ఉన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చేపట్టాలి

సత్తెనపల్లి: మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి అన్నారు. భట్లూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంగ ళవారం నిర్వహించారు. మొక్కజొన్న పైరు ప్రస్తుతం 40-50 రోజుల దశలో ఉందని, రైతులు కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు పాటించాలని తెలిపారు. మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఉన్నారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు

రాజుపాలెం: ప్పలపాడు గ్రామంలో మంగళ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. మొక్కజొన్న పంటను మండల వ్యవసాయాధికారి పి.వెంకటనర్సయ్య పరిశీ లించి అక్కడక్కడ కత్తెర పురుగు ఉన్నట్లు గమ నించారు. కత్తెర పురుగు నివారణకు రైతులకు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ సహాయకులు పుల్లయ్య, జెస్సీ పాల్గొన్నారు.

ఎరువుల వాడకం తగ్గించాలి

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): రైతులు ఎరువుల వాడకం తగ్గించుకోవాలని వ్యవసాయశాఖ సహా యకులు పి.శైలజ అన్నారు. మండలంలోని లం కెలకూరపాడు, చాగంటివారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈఓ శైలజ మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ, వరి వేసిన రైతులు ఈ-క్రాప్ నమోదు చేసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుభాని, రైతులు పాల్గొన్నారు.

పింఛన్ల తనిఖీ



నకరికల్లు: ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచా నికే పరిమితమైన వారి పింఛన్లను మంగళ వారం తనిఖీ చేశారు. లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించి, యాప్‌లో నమోదు చేస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి బి.బాలు నాయక్ తెలిపారు. గుండ్లపల్లిలో 21, తురక పాలెంలో ఒకటి, రూపెనగుంట్లలో 2, దేచవ రంలో 2, చల్లగుండ్లలో 2, కండ్లకుంటలో 7, చేజర్లలో 2, నర్సింగపాడులో 3, త్రిపురాపురం లో 7, నకరికల్లులో 7 మొత్తం 54 పింఛన్‌లు తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎంపీడీఓ జి.కాశయ్య, ఈఓపీఆర్డీ కె.వి.శివప్రసాద్, ఏపీఎం సమాధానం, పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ డ్రోన్ ప్రయోగం



అమరావతి: మండల పరిధిలోని నరుకుళ్లపా డులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కిసాన్ డ్రోన్ ప్రయోగించారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని, ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి కిసాన్ డ్రోన్ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. మండలానికి మూడు కిసాన్ డ్రోన్‌లు కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయశాఖ సిబ్బంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిం చి, డ్రోన్ వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మాస శివరాత్రి వేడుకలు

నకరికల్లు: నర్సింగపాడు గ్రామంలోని ఓం శ్రీ అయ్యప్పస్వామి సహిత గంగా అన్నపూర్ణ సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు పమిడిమర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. భక్తులు ఆల యప్రాంగణంలోని కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించారు. మహిళలు పొంగళ్లు పొంగిం చారు. అలాగే అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో వేడుకలు నిర్వహించారు.



కుక్కకాటు కాలం.. కావాలి పరిష్కారం

వీధి కుక్కల బెడద అధికమైంది. వీధులు, రోడ్ల వెంట పదుల సంఖ్యలో శునకాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులపై దాడులకు తెగబడుతున్నాయి. పెదకూర పాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదు నెలల్లో 223 కుక్క కాటు కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.



విధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

- ఐదు నెలల్లో 223 కుక్క కాటు కేసులు
- పెదకూరపాడు సీహెచ్‌సీకి బాధితుల పరుగులు
- నూతన ఏడాదిలో 56 కేసులు నమోదు
- పల్లెల్లో విపరీతమైన వీధి కుక్కల బెడద
- రోడ్లపై వెళ్తున్నా దాడులు
- సంతానోత్పత్తి నియంత్రణలో విఫలం.. సమస్య జటిలం

పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గం లోత కుక్క కాటు కేసుల సంఖ్య విపరీతంగా పెరి గింది. సీహెచ్‌సీ, పీహెచ్‌సీల్లో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ల నిల్వలు ఉన్నప్పటికీ ఇది ఆందోళన కలిం గిచే అంశం. వీధి కుక్కల సంతానోత్పత్తిని కట్టడి చేయకుండా అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. దీంతో గ్రామాల్లో గుంపులు గుంపులుగా గ్రామ సిం హాలు సంచరిస్తున్నాయి.

రోడ్ల పక్కనే మాంసం విక్రయాలు

పెదకూరపాడులోని కాలచక్ర రోడ్డు, 75 త్యాళ్లూరులోని ఎస్సీ కాలనీల్లో రోడ్ల పక్కనే మాం సం విక్రయాలు నిత్యం జరుగుతున్నాయి. దీంతో కుక్కలు మాంసం ముక్కలకు అలవాటు పడి రోడ్లపై సంచరిస్తూ పాదచారులను, వాహనదారు లకు కరుస్తున్నాయి. బహిరంగా ప్రదేశాల్లో జీవ హింస చేస్తూ విక్రయాలు జరుపుతున్నా పట్టించు కునే నాథుడే లేడు. కనీసం వారికి నోటీస్సులు ఇచ్చేందుకు కూడా పంచాయతీ సిబ్బంది సాహ సించడం లేదు.

వీధికి పది కుక్కలు

పెదకూరపాడు గ్రామంలో ఏ వీధికి వెళ్లినా పది కుక్కలు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. చిన్న పిల్లలను స్కూల్‌కు వెళ్లి వచ్చే సమయంలో తల్లి దండ్రులపై కుక్కలు దాడి చేస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త వారు వీధుల్లోకి వస్తే తరుముకొంటున్నాయి. ఇళ్లలోకి వెళ్లి దాడులు చేస్తున్న సంఘటనలూ అనేకం ఉన్నాయి. ఇటీవల పెదకూరపాడులోని గుంటూరు రహదారిలో గొర్రెల మందపై దాడి చేసి పది గొర్రెలను శున కాలు చంపాయి. మిట్ట ప్రాంతంలో లేగ దూడను కరిచి చంపాయి. అయినా అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెరుగుతున్న బాధితులు

పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ జనవరిలో ఇప్పటి వరకు 56 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. గతేడాది డిసెంబ రులో 45, నవంబర్‌లో 35, అక్టోబరులో 26, సెప్టెంబర్‌లో 21, ఆగస్టులో 19, జూలైలో 21 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా రాత్రిళ్ల వీధి కుక్కలు వెంటపడి కరుస్తున్నాయని బాధితులు చెబుతున్నారు.



కుక్క దాడిలో చిన్నారికి గాయాలు



పెదకూరపాడులో వృద్ధురాలికి కుక్క కాటు

నడిచివెళ్తుంటే కరిచింది..



ఇంటి నుంచి పక్క వీధిలోకి వెళ్తుంటే వెనుక నుంచి వచ్చి కుక్క కరిచింది. ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే సబ్బుతో కడిగి వైద్యశాలకు వెళ్లి రేబిస్ వ్యాక్సిన్ వెయించుకున్నా. కుక్కల బెడదను నియంత్రించాలి.

–దొడ్డబాబురావు, పెదకూరపాడు

గుంపులుగా దాడి



ఏ వీధిలో చూసినా గుంపు లుగా కుక్కలు ఉంటు న్నాయి. వీధిలోకి వెళ్లలాం టేనే భయమేస్తోంది. కూలి పనుల కోసం వెళ్తుంటే వెం బడిస్తున్నాయి. వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. కుక్కల బెడ దను అధికారులు నివారించాలి.

–షేక్ దిలవార్, పెదకూరపాడు.

బస్ షెల్టర్‌లో ఆక్రమణలను తొలగించండి

అమరావతి: మండలంలోని లేమల్లె గ్రామ పం చాయతీ 14వ మైలు సెంటర్‌లో ఎన్నో ఏళ్లగా ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న బస్ షెల్టర్‌లో ఆక్రమణలను తొలగించాలని గ్రామస్తులు మంగళ వారం తహసీల్దార్ డానియేల్‌కు వినతిపత్రం అంద జేశారు. 1931లో తల్లం శాస్త్రులు సత్రం ఉండేదని, ఇది బాటసారులకు ఉపయోగపడే విధంగా నిర్మిం చారని తెలిపారు. 2016లో సుమారు ఆరు గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఉపయోగ పడే బస్‌షెల్టర్‌ను తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న ప్యానల్ న్యాయవాది శ్రీనివాసరావు

సత్తెనపల్లి: లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ప్యానల్ న్యాయవాది డి.శ్రీనివాసరావు అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టబోయే శిశువు ఆడ లేదా మగ అనేది ముందుగానే తెలుసుకొని ఎక్కువ మంది అబార్షన్ చేయించడం జరుగుతుందన్నారు. దీన్ని రూపు మాపడానికి ప్రత్యేక చట్టం చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వలంటీర్ షేక్ సుభాని, మహిళలు, తదితరులు ఉన్నారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరావు

పెదకూరపాడు: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పెదికూరపాడులోని సీపీఐ కార్యాల యంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఫిబ్రవరి 10న కలెక్టరేట్‌లలో ఇళ్ల స్థలాల అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాం తాల్లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. పార్టీ సభ్యులు సకాలంలో పార్టీ సభ్యత్వం రెన్యువల్ చేసుకో వాలని కోరారు. సీపీఐ నియోజవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, కొమ్మాలపాటి శరత్ చందర్, జ్యోతి శ్రీ , దాసరి వినోద్‌కుమార్, సీహెచ్ పానయ్య, డి.రా జు, కొమ్మలపాటి కోటేశ్వరరావు, నాగుల్ మీరా, అల్లా.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుంపాలెంలో భూముల పరిశీలన

అచ్చంపేట: మండలంలోని తాళ్లచెరువు రెవెన్యూ పరిధిలో చెరుకుంపాలెంలో వివాదాస్పద భూము లను మంగళవారం రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేశారు. గ్రామ రైతులకు 1993లో ఇచ్చిన భూములను రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా రైతు సం ఘ నాయకులు సోమవారం సందర్శించారు. రైతుల పక్షాన పోరాడతామంటూ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. స్పందించిన ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు భూముల పూర్వాప రాలపై ఆరా తీశారు. డీఎఫ్‌ఓ రమణమ్మ, డీఆర్వో కుసుమకుమారి, ఎఫ్‌బీఓ ఏసురత్నం, డెప్యూటీ తహసీల్దారు జానీ బాషా, సర్వేయర్ ఏడుకొండలు, వీఆర్వో శేషయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఇచ్చిన డీకే పట్టాలను, అప్పటి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. 1940 రికార్డుల ప్రకారం అటవీశాఖ హద్దులను గుర్తించారు. దీనిపై రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో జాయింట్ కమిటి వేసి, శనివారం ఫిబ్రవరి 1న మరోమారు ఎఫ్‌ఎం బీ, ఆర్ఎస్సార్ రికార్డులను పరిశీలించి, శాటిలైట్ పిక్చర్స్, డ్రోన్ కెమెరాల ద్వారా ఫారెస్ట్ హద్దులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



భూములను పరిశీలిస్తున్న ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు

రీ-సర్వే పైలెట్ గ్రామంగా కస్తల

అచ్చంపేట: మండలంలోని కస్తల గ్రామాన్ని రీ సర్వే చేసేందుకు పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని తహసీల్దారు జి.శ్రీనివాసయా దవ్ తెలిపారు. కస్తలలో మంగళవారం రాత్రి రీ సర్వేపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దారు మాట్లాడారు. గ్రామంలో ర్యాలీ నిర్వ హించారు. రీ సర్వే చేయడానికి ముందుగా 3, 4 గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. కస్తలను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రైతులంతా సహకరించాలని కోరారు. ప్రతి రైతుకు రీ సర్వే చేసే ముందు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆరోజు వచ్చి తమ భూములకు సంబం ధించి హద్దులు వేయించుకోవాలని సూచించారు. ఏవైనా అభ్యంతరాలుంటే డీటీ దృష్టికి తీసుకురా వాలని కోరారు. గ్రామంలో మొత్తం 4000 ఎకరాల భూమి ఉండగా అందులో 24,000 ఎకరాలు కృష్ణా నదిలో ఉందన్నారు. మిగిలిన భూమి పట్టాభూ మిగా ఉందని, 1,100మంది రైతులు సాగుచేసు కుంటున్నారని చెప్పారు. ప్రతి ఎకరా భూమిని సర్వే చేసి, ఆన్‌లైన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మహబూబ్ సుభాని అధ్యక్షత వహించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు శ్రీనివాసయాదవ్

జీఓ నంబరు 181 జారీపై ఆర్యవైశ్యుల హర్షం

సత్తెనపల్లి: వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం జీఓ 181ని జారీ చేయడం హర్ష ణీయమని ఆర్యవైశ్య సంఘాల బాధ్యులు అన్నారు. పట్టణంలోని అమ్మవారి దేవస్థాన కల్యాణ మండపంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు బచ్చు వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగ ళవారం ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, ఆర్యవైశ్య పెద్దలతో సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ విదియ తిథి రోజున అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఎంతో భక్తి శ్రద్ధ లతో ఆర్యవైశ్యులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడి భూమి పరిశీలన

అచ్చంపేట: మండలంలోని చామర్రు రెవెన్యూ పరిధి నిలేశ్వరపాలెంలో మాజీ సైనికోద్యుడు శ్రీవాసు నాయక్‌కు ఇచ్చిన భూమిని మంగళవారం సత్తెనపల్లి ఆర్డీఓ జి.వి.రమణాకాంత్ రెడ్డి పరిశీలిం చారు. తనకు ఇచ్చిన భూమిని సాగుచేసుకునేం దుకు ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని ప్రజా సమస్యల ప్రజా వేదికలో కలెక్టరుకు వాసు నాయక్ ఫిర్యాదు చేశారు. తహసీల్దారు జి.శ్రీనివాస యాదవ్, డీటీ షేక్ జానీబాష, సర్వేయరు ఏడుకొం డలు, ఎఫ్ఆర్వో వెంకటరమణ, డీఆర్వో కె.ఎం .కుసుమకుమారి పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

అచ్చంపేట: మాదిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ముగ్గురికి స్నేహ హస్తాలు ఫౌండేషన్ మంగళవారం సైకిళ్లు పంపిణీ చేసింది. ఎస్ఐ దేవర పల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా వీటిని అంద జేశారు. విద్యార్థినులు రోజూ పాఠశాలకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జడపల్లి తండా నుంచి నడిచి వస్తారు. రూ.20వేల ఖరీదు చేసే సైకిళ్లను ఇచ్చినట్లు ఫౌండేషన్ ప్రతినిధి తాయి కరిముల్లా బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అంకమ్మరావు, ప్రతినిధులు మన్నెం భద్రయ్య, గ్రామ పెద్దలు పి.పుల్లారావు, కొలగాని కుమారి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

గోళ్ళపాడు(ముప్పాళ్ళ): గోళ్ళపాడు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పదవ తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరి యల్‌ను బుధవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సీఎస్సీ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ వీవీపీ అంజనీకుమారి పాల్గొని విద్యార్థినులు మం చి మార్కులు సాధించినట్లయితే భవిష్యత్తు బాగుం టుందన్నారు. ముందుగా స్వాతంత్ర సమర యోధులు లాలా లజపతిరాయ్ జయంతి సం దర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ ఝాన్సీ సుహా రులత, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కంచర్ల బుల్లిబాబు, టీచర్ మస్తాన్, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, హెల్ప్ సంస్థ కో-ఆర్డినేటర్ శ్రీలత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఊతమివ్వండి

సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి: నియోజకవర్గ అభివృద్ధికి ఊతమి వ్వాలని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లి నివాసంలో మంగళవారం ఆయన మర్యాదపూ ర్వకంగా కలిసి మాట్లాడారు. సత్తెనపల్లి పట్టణంలో ముంపు సమస్యకు పరిష్కారం చూపించే వరద నీటి కాలువ నిర్మాణానికి రూ. 22 కోట్లు మంజూరు చేయాలని కోరారు. సత్తెనపల్లి పట్టణంలో ఆటో నగర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ఇవ్వా లని, నకరికల్లులోని బఫెలో బ్రీడింగ్ సెంటర్‌లో నూతన వ్యవ సాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అన్నింటిని పరిశీలించి ఆయా సమస్య లకు పరిష్కారం చూపిస్తానని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

7న లక్ష డప్పులు, వేల గొంతులు

అచ్చంపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడాన్ని హర్షిస్తూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొం తులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మేదర లక్ష్మయ్య పిలుపుని చ్చారు. మంగళవారం తాళ్లచెరువు ఎస్సీ కాలనీలోని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. మాదిగ, మాదిగ ఉప కులాలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాల్వలో పడి యువకుడి గల్లంతు

నకరికల్లు: ప్రమాదవశాత్తు కాలువలో జారి పడిన వ్యక్తి గల్లంతయ్యాడు. మండలంలోని త్రిపురాపురం సమీపంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిరంగిపురం గ్రామానికి చెందిన మహమ్మద్ తాజుద్దీన్(32) గుం టూరులోని ఒక హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తు న్నాడు. మంగళవారం తన ముగ్గురు స్నేహితులతో కలసి రంగురాళ్లు ఏరుకునేందుకు త్రిపురాపురం వద్దకు వచ్చారు. ఏరుకున్న రాళ్లను బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో శుభ్రంచేసే క్రమంలో కాలువలో జారిపడిన మహమ్మద్‌తాజుద్దీన్ గల్లంతయ్యాడు. స్నేహితులు కాపాడేందుకు ఎంత ప్రయత్నించిన ఫలితం లేకపోయింది. గల్లంతైన వ్యక్తితో వచ్చిన స్నేహితులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

నల్ల తామర నివారణకు సస్యరక్షణ తప్పనిసరి



సత్తెనపల్లి: మిరప పంటలో నల్ల తామర నివారణకు సస్యరక్షణ చర్యలు చేప ట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సీహెచ్.వి. రమణ రెడ్డి అన్నారు. రెంటపాళ్ళ గ్రామంలో మంగళవారం మిరప పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ నల్లతామర మూడేళ్లుగా మిరప పంటను ఆశించి నష్టపరుస్తోందన్నారు. ఇది ఉష్ణోగ్రతలు 20 నుంచి 30 డిగ్రీలు ఉన్నప్పుడు ముఖ్యంగా డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు ఎక్కువగా ఉంటుందన్నారు. తల్లి పురుగు ప్యూప దశ నుంచి రెక్కలు వచ్చిన తల్లి పురుగు నేల నుండి మొక్క మీదకు ఎగిరే దశలో ఎకరాకు సుమారు 20 నీలిరంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎగిరిన తల్లి పురుగులు నీలిరం గుకు ఆకర్షితమై జిగురు అట్టలకు అంటుకొని చనిపోతాయన్నారు. మండల ఉద్యాన శాఖ అధికారి డి.నవీన్, వీపీఏ డి.అమర్ ఫణీంద్ర ఉన్నారు.

గైర్హాజరయ్యే విద్యార్థులపై దృష్టిపెట్టాలి

జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

రాజుపాలెం: పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అరు ణ్‌బాబు సూచించారు. రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా మంగళవారం కలె క్టర్ తనిఖీ చేశారు. పాఠశాలను ఇటీవల ప్రభుత్వం క్లస్టర్‌గా ఏర్పాటు చేయడంతో పరిశీలించినట్లుగా సమాచారం. కలెక్టర్ పదవ తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. హాజరు రిజిస్ట ర్‌ను పరిశీలించి, కొంతమంది విద్యార్థులు గైర్హా జరైనట్లు గుర్తించారు. వారి తల్లిదండ్రులను పిలి పించి మాట్లాడి, చర్యలు తీసుకోవాలని ఉపాధ్యా యులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. సమీపంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట డీఈఓ చంద్ర కళ, ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దారు దుర్గేష్‌రావు, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఎంఈవో మల్లికా ర్జున శర్మ, హెచ్‌ఎం శైలజ పాల్గొన్నారు.



పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పశు ఆరోగ్య శిబిరాలు

పెదకూరపాడు(బెల్లంకొండ): పాపాయిపాలెంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిం చారు. పాడి పశువులకు నట్టల నివారణ, వైద్య సేవలు అందించారు. మొత్తం 587 పశువులకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ పశు వైద్యుడు డాక్టర్ జి.బాలకృష్ణారెడ్డి, సహాయక సిబ్బంది అరుణ, దేవయ్య, భార్గవ్, నాగార్జున, వెం కటేష్, రిటైర్డ్ ఎల్ఎస్ ఎ.దాసు పాల్గొన్నారు.

క్రోసూరు: మండలంలోని పీసపాడు, ఎర్రబాలెం గ్రామాల్లో మంగళవారం పశు వైద్య శిబిరాలు నిర్వ హించినట్లు మండల పశువైద్యుడు డాక్టర్ మల్లయ్య తెలిపారు. 22 పశువులకు సాధారణ, 38 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 160 పవువులకు నులి పురుగు నివారణ మందులు వేసినట్లు తెలిపారు.

నర్సింగపాడులో పశు వైద్యశిబిరం

నకరికల్లు: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబి రాలను ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ సుజాత సూచించారు. మండలంలోని నర్సింగపాడులో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 17 గేదెలకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశామన్నారు. 39 గేదెలకు గర్భకోశ చికిత్స, 29 గేదెలకు చూడి పరీక్షలు, 155 గేదెలకు, 39 దూడలకు నులిపురుగుల నివారణ మందులు తాపించినట్లు తెలిపారు.

దమ్మాలపాడు(ముప్పాళ్ళ): మండలంలోని దమ్మా లపాడు, నార్నెపాడు గ్రామాల్లో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. మండల పశువై ద్యాధికారి ఎం.పుల్లారెడ్డి పాల్గొని వైద్య సేవలందిం చారు. నార్నెపాడులోని పశుఆరోగ్య శిబిరాన్ని నరస రావుపేట పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రామారావు పరిశీలించారు. దమ్మాలపా డులోని పశు ఆరోగ్య శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు పరిశీలించి, పశు పోషకులకు అవసరమైన మందు లను అందించారు.



రైతులకు సూచనలిస్తున్న పశువైద్యాధికారిణి డాక్టర్ సుజాత

మృతుల కుటుంబాలకు పరామర్శ

ముప్పాళ్ళ: ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుల కుటుంబ సభ్యులను సత్తెనపల్లి వైఎ స్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గ వరెడ్డి మంగళవారం పరామర్శించారు. ముస్లిం కాలనీకి చెందిన మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు అజ్జర్‌వలి(బుజ్జి) అనారోగ్యంతో, వైఎ స్సార్‌సీపీ నాయకుడు షేక్ రహంతుల్లా గుండె పోటుతో మృతి చెందారు. సుధీర్‌భార్గవరెడ్డి వారి గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ అండగా ఉం టుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అబ్దుల్లాబాష దర్గాను సందర్శించారు. పలుదేవర్లపాడు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గొర్రెపాటి మార్కును పరామర్శించారు. పార్టీ మం డల కన్వీనర్ సక్కా శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎం పీపీ రామలింగారెడ్డి, మాజీ కన్వీనర్ రెండెద్దుల వెం కటేశ్వరరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్‌బాబు, షేక్ ఖాశిం, బ్రహ్మారెడ్డి, బాజీ, హుస్సేన్, మహ బూబ్‌బాషా, వీరారెడ్డి, వెంకటరామిరెడ్డి, పలుదేవ ర్లపాడు సర్పంచ్ కంభంపాటి కెజియారాణి, దేవ సహాయం, గొర్రెపాటి మనోహర్, బండారు సతీష్ పాల్గొన్నారు.



వలి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్‌భార్గవరెడ్డి